TIMES OF VARTHA (08-07-24)FF_times of varha main (13-2).qxd 7/8/2024 6:41 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | సోమవారం, 08 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 354 | పేజీలు 08 | వెల : 6/-


# పూరి రథయాత్రలో తొక్కిసలాట





## ఒకరి మృతి, 400మందికి గాయాలు

పూరి: దేవుళ్లు గర్భగుడి వీడి పురవీధుల్లోకి వచ్చే అత్యద్భుత ఘట్టం ఆవిష్కృతం అయింది. భారత రాష్ట్రపతి ద్రౌ పది ముర్మూ, పలువురు కేంద్ర మంత్రులు, ఒడిషా ముఖ్యమంత్రి ఇతర ప్రముఖులు ఈ రథయాత్రకు విచ్చేసారు. లక్షలాది జనం త రలిరావడం, దేవతామూర్తులను తిలకించేందుకు ఒక్కసారిగా ముందుకు ఉరికిన సందర్భంలో తొక్కిసలాట జరిగింది. దీనితో 400 మంది గాయపడ్డారు. ఒక్కరి పరిస్థితి విషమం గా ఉందని వెల్లడైంది. సముద్రతీర పట్టణం ఆదివారం జనసముద్రమైంది. రథయాత్ర ఆ రంభమై బారా దండా, గ్రాండ్ రోడ్ మీదుగా వెళు తున్న దశలో జనం అదుపు తప్పడంతో తొక్కిసలాటకు దారితీసింది. పరిస్థితిని అతి కష్టం మీద అదుపులోకి తీసుకువచ్చారు. ర థాన్ని లాగే క్రమంలో అంతా పోటీపడేందు కు ముందుకు రావడం గందరగోళానికి దా రితీసింది. జగన్నాధుడు, బలభద్రుడు, సుభద్రల విగ్రహాలతో కూడిన వేర్వేరు రథాలు పు రవీధులలో సాగాయి. రెండు రోజుల పాటు ఈ రథోత్సవం సాగుతుంది. 12వ శతాబ్దాని కి చెందిన అత్యంత పురాతనమైన ఈ పూరి క్షేత్రంలో విగ్రహాల పయనం ప్రధాన ఆల యం నుంచి రెండున్నర కిలోమీటర్ల దూరం లో ఉండే గుండిచ ఆలయం వరకూ చేరుకునేందుకు పలు గంటల సమయం పడుతుం ది. స్వామి సోదరుడు బలరాముడితో కలిసి తమ మేనత్త యశోద (స్థానికంగా గుండిచ దేవి)

మిగతా 6లో..



# బోనమెత్తిన గోల్కొండ



**ఘనంగా జాతర షురూ**

**జగదాంబిక అమ్మవారికి భక్తుల మొక్కులు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు, స్పీకర్**

**అలరించిన పోతురాజుల విన్యాసాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఆషాఢమాసంలో నిర్వహించే ఈ బోనాల జాతర ఆదివారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. తొలి బోనం(బంగారు బోనం) .. గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక మహంకాళి(ఎల్లమ్మ) అమ్మవారికి ఆలయ కమిటీ సమర్పించడంతో జాతర షురూ అయ్యింది. జగదాంబికా అమ్మకు ప్రత్యేక పూజల అనంతరం అనేక ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఈసారి కుమ్మర్ల బోనం పేరుతో భారీగా మహిళలతో 500 బోనాలను అమ్మకు అర్పించారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, స్పీకర్ ప్రసాద్ కుమార్, మేయర్ విజయలక్ష్మి హాజరై అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం లంగర్‌హౌస్ నుంచి గోల్కొండ వరకు తొట్టెలు, బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఊరేగింపు మధ్యాహ్నం 1.30 గంటలకు కోటలోని బడాబజార్‌లో ఉన్న ఆలయ పూజారి ఇంటికి చేరుకుంది. పూజారి ఇంట్లో ఉన్న ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కంకణధారణతో కోటలోకి ప్రవేశించారు. అనంతరం కోటపై ఉన్న జగదాంబిక మహంకాళి(ఎల్లమ్మ)కి బోనం సమర్పించారు.

**ఆకట్టుకున్న ప్రదర్శనలు**

అమ్మవారికి సమర్పించే బోనం ముందు కోలాటలు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో చేస్తున్న ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. లంగర్‌హౌజ్‌లో ప్రారంభమై శోభాయమానంగా సాగిన ఊరేగింపు గోల్కొండ కోటకు చేరిన తర్వాత అమ్మవారి విగ్రహాలను ఆలయంలో ఉంచి పూజలను నిర్వహించారు. గోల్కొండ బోనాల సందర్భంగా నగరంతో పాటు చుట్టుపక్కనున్న జిల్లాలైన సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్

మిగతా 6లో..

# తెలంగాణలో చంద్రోదయానికి నాంది పలకనున్నదా?

**గురు శిష్యులు నేడు ఇరువు రాష్ట్రాల ముఖ్యమంత్రులు.**

**టిడిపి ఆవిర్భావానికి కథానాయకుడు ఎన్టీఆర్**

**నేటి ఆంధ్రప్రదేశ్ అపర చాణిక్యుడు చంద్రబాబు.**

**రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న నేటి పరిణామాలు తెలంగాణలో చంద్రోదయానికి నాంది పలుకుతాయా?**

**తెలంగాణలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో సైకిల్ కూటమి పోటీ చేయనున్నదా?**

**కాంగ్రెస్‌లో చేరుతున్న నేతలందరూ నాటి టిడిపి నేతలే?**

**కాంగ్రెస్ పార్టీ పట్టుకొమ్మలు పార్టీలో చేరుతున్న నాయకులతో ఇముడు తార?**

**డబుల్ డిజిట్ ఎమ్మెల్యేలందరూ ప్రతి పార్టీ నాయకులతో టచ్ లో ఉన్నారంటున్నారు..**

**పూటకో పార్టీ మార్చే వారందరు ఏ గట్టున చేరి ఏ పార్టీ కొంప ముంచనున్నారో?.**

**లేక కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలకు నాంది పలుకుతుందా!!**

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ప్రతి అంశాన్ని ఆచితూచి అడుగులు వేస్తు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టుతూ ముందుకు సాగుతుంది. స్వాతంత్ర అనంతరం ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో





కొనసాగేది. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నట సార్వభౌముడు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించాడు. ప్రస్తుతం రాష్ట్రంలో వెలుగు చేస్తున్న పరిమా పరిణామాలు చూస్తుంటే మళ్లీ తెలంగాణలో టిడిపి తన పూర్వ వైభవాన్ని సంతరించుకో నున్నాదా అన్న సంకేతాలు కనిపిస్తున్నాయని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు. ఆర్థిక ఆధునిక యుగంలో వివిధ రాజకీయ పార్టీలనేతలు ప్రజాసేవయే పరమార్ధం అంటూ కార్యకర్తల సహకారాలతో ఎదిగిన నాయకులకు కేవలం అధికార వాంఛ తప్ప రాజకీయాలలో శాశ్వత మిత్రులు.. శాశ్వత శత్రువులు.. ఉండరన్న నానుడికి నిజం చేస్తున్నారు. “ధనం..మూలం..కులం.. రాజకీయ ఎదుగుదలకు దోహదం” అన్న చందాన వివిధ రాజకీయ పార్టీలలో ఎమ్మెల్యేల స్థాయికి ఎదిగిన నాయకులు, వారి ఎదుగుదల కోసం ఎన్నో సంవత్సరాలుగా ఆయా పార్టీల సిద్ధాంతాలకు నమ్ముకున్న కేడర్ మనోభావాలకు వ్యతిరేకంగా షర్ట్ గుండీలు విప్పినంత సమయంలో రెప్పపాటున కండువాలు మార్చుకొని అధికార దర్పం చాటుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, హార్డ్ కోర్ కార్యకర్తలు వాపోతున్నారు. పొద్దు తిరుగుడు పువ్వులా పూటకో పార్టీ మారుతున్న నాయకులకు కిందిస్థాయి క్యాడర్ వారిని ఎలా స్వీకరిస్తుంది అన్న సంకుచిత జ్ఞానం లేకుండా వారి స్వార్థప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్న నాయకులకు ప్రోత్సహిస్తున్న ఆయా రాజకీయపార్టీలకు వారి పార్టీల కార్యకర్తలు ఏ మేరకు స్వీకరిస్తారన్న ఆలోచన కనుమరుగైపోతుందని రాజకీయ పరిశీలకు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. నేడు చొక్కాల గుండీలు మార్చేంత సమయంలో, అర్ధరాత్రి పూట పార్టీలు మార్చే ఎమ్మెల్యేలందరూ ఒకరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో, తదనంతరం తెలుగుదేశం ప్రభుత్వంలో, అనంతరం టిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారాన్ని చెలాయించిన వారే మళ్లీ అధికారదర్పం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో చేరుతున్న వారందరూ పొద్దుతిరుగుడు పూలే కదా అని, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు అహర్నిశలు కృషిచేసి, టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న కాంగ్రెస్ గ్రామస్థాయి, మండల స్థాయి, డివిజన్ స్థాయి నాయకులు వీరి చేరికలను ఆహ్వానిస్తారా అని విశ్లేషకులు మదన పడుతున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్‌లో ఇతర పార్టీల సిద్ధాంతాలకు పోల్చుకుంటే ఈ పార్టీలో ప్రజాస్వామ్యం అధికంగా కనిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ పార్టీలో సీనియర్ నాయకులు, జూనియర్ నాయకుల మధ్య అంతర్గతంగా నెలకొని ఉన్న ఆధిపత్య పోరుకు వివిధ పార్టీల నాయకుల చేరికలు పద్యం పోస్తాయా లేక సయోధ్య కుదుర్చుకొని ముందుకు సాగుతారా వేచి చూడాల్సిందే అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం రేవంత్ రెడ్డి టీపీసీసీ పగ్గాలు చేపట్టిన నాటి నుండి ఆ పార్టీలో వెలుగు చూసిన సీనియర్ జూనియర్ వర్గాపోరు రచ్చకెక్కిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దొర్లే రాయికి నాచు అడ్డమా అన్న చందాన నాటి కాంగ్రెస్ నాయకులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం టిడిపిలో, బిజెపిలో, టిఆర్ఎస్ లో చేరి అధికారం చెలాయించి దశాబ్దాలు అనంతరం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారే కాంగ్రెస్ కండువాలను కప్పుకోవడంతో, చాప కింద నీరులా తెలంగాణ రాష్ట్రంలో బలంగా బీసీ కేడర్ మళ్లీ చంద్రోదయం సైకిల్ ఎక్కనున్నారా... జరగబోవు స్థానిక

మిగతా 6లో..

# తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు..

**రూ.241 కోట్ల ఖర్చుతో 48 వేల ఎకరాలకు నీరు**

**అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై సీఎం దృష్టి**

**వచ్చే ఏడాది మార్చి నాటికి పనులు పూర్తయ్యేలా లక్ష్యం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలని సీఎం రేవంత్ సంకల్పించారు. వాటిని పూర్తి చేస్తే తక్కువ ఖర్చుతోనే ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ మేరకు.. ఇప్పటికే నిధులు ఖర్చు చేసినవి, అసంపూర్తిగా ఉన్నవి, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన సాగు ప్రాజెక్టులను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సీఎం నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ముఖ్యంగా తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. తాజాగా.. గోదావరి, కృష్ణా బేసిన్‌లలో నిలిచిపోయిన పలు ప్రాజెక్టుల వివరాలను ఇరిగేషన్ శాఖ అధికారులు, ఇంజనీర్లతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయకట్టు భూములకు సాగునీటిని అందించే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. ఇప్పటికే పలు దఫాలుగా ఈ ప్రాజెక్టులపై అధికారులతో చర్చించిన ముఖ్యమంత్రి.. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులు, వీలైనంత త్వరగా సాగునీటిని అందించేందుకు వీలున్న ప్రాజెక్టులను చేపడితే రైతులకు మేలు జరుగుతుందని, అందుకు అవసరమైన అంచనాలను సిద్ధం చేయాలని సూచించారు. ఇందులో భాగంగా గోదావరి బేసిన్ పరిధిలోని నీల్వాయి వాగు, పింప్రి ప్రాజెక్టు, పాలెంవాగు, మత్తడి వాగు, ఎస్సారెస్పీ స్టేజ్-2, సదర్మట్ ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టుల పనుల పూర్తికి దాదాపు రూ.241 కోట్ల మేర నిధులు ఖర్చవుతాయని, తద్వారా దాదాపు 48 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందని ఇరిగేషన్ శాఖ అధికారులు ఒక అంచనాకు వచ్చారు. 2025 మార్చి నాటికి పనులు పూర్తయ్యేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ప్రణాళిక ప్రకారం ముందుకువెళ్లాలని అధికారులకు సీఎం సూచించారు. నీల్వాయి వాగు ద్వారా మంచిర్యాల జిల్లాలోని భూములకు సాగునీరు అందనుండగా, పింప్రి ఎత్తిపోతల పథకం, సదర్మట్ ప్రాజెక్టు ద్వారా నిర్మల్ జిల్లాకు, పాలెంవాగుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు స్టేజి-2తో వరంగల్, మహబూబాబాద్, జనగామ, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల రైతులకు సాగునీరు అందనుంది.




## ఇస్కాన్ జగన్నాథునికి సిఎం రేవంత్ రెడ్డి పూజలు

ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో జరిగే జగన్నాథ రథయాత్రను సిఎం రేవంత్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఎన్టీఆర్ స్టేడియం నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వరకు ఈ రథయాత్ర కొనసాగింది. జగన్నాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సిఎం ఈ రథయాత్రను ప్రారంభించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ జగన్నాథ రథయాత్రను నిర్వహించటంలో భాగస్వామ్యం కావడం ప్రభుత్వ బాధ్యత అని, ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు మంచి అనుభూతిని కలిగిస్తుందని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇస్కాన్ సంస్థ ఒక మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, ఈ ప్రభుత్వం అందరిదని, సర్వమతాలకు స్వేచ్ఛ, అవకాశాలను ఇస్తుందన్నారు.





# మత్తు పదార్థాలు, ప్రలోభాలకు యువత గురికావద్దు

## పివైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కె. ఎస్. ప్రదీప్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈ తరం యువత మత్తు పదార్థాల ప్రలోభాలకు లోనుకావద్దని పివైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కే. ఎస్. ప్రదీప్ పిలుపునిచ్చారు.ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఎన్. ఆర్. భవన్, కోటగల్లిలో జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్ ప్రారంభ ఉపన్యాసకులుగా మాట్లాడారు. శిక్షణా తరగతుల్లో యువజనుల కర్తవ్యాల గురించి రాష్ట్ర అధ్యక్షుడు కే. ఎస్. ప్రదీప్ మాట్లాడుతూ., మన చుట్టు సమాజంలో యువత కులం, మతం మత్తులో పడి ఒకరికొకరు కనీస బాధ్యత లేకుండా ఉన్నారన్నారు. మద్యం మాదకద్రవ్యాల అలవాట్లతో యువత, ప్రజలు బానిసలుగా మునిగి తేలుతున్నారన్నారు. ఒక వ్యక్తి గురించే ఆలోచన చేయలేని మానసిక ఒత్తిడికి లోనవుతూ ఒకరికొకరు చంపుకుననే పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ఆ విధంగా ఎటువంటి కులము, మతము, మాదక ద్రవ్యాల మత్తులో ముఖ్యంగా యువత పెడదారిన పడకుండా ప్రగతిశీల ఆలోచనల వైపు రావాల్సిందిగా కోరారు. కొంతమంది స్వార్ధ పూరిత ఆలోచనల మత్తు పానీయాలు నీళ్ల కంటే ఎక్కువ దొరుకుతున్నాయని తెలిపారు. కట్టడి చేయాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టడి చేయలేక బానిసలుగా లోనైన వారిని ఇబ్బంది పాలు చేస్తున్నారన్నారు. అటు మద్యం మత్తు పానీయాలు అమ్మవద్దు నేరం అని చెబుతూనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమ్మకాలను రెట్టింపులు చేస్తున్నారని తెలిపారు. ఈ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు యువత ప్రగతిశీల ఆలోచన వైపు నడుస్తూ సమాజంలో ప్రజలు యువత ఎదుర్కొంటున్న సమస్యల పోరాటానికి ముందు ఉండాల్సిందిగా పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ చెలిమెల రాజేశ్వర్ మాట్లాడుతూ.., మనిషిని శాస్త్రీయంగా ఆలోచింప జేయనీయకుండా కుల, మత చాందసవాదాలను యువతలో విద్యార్థుల్లో పెంపొందించేవి మూఢ నమ్మకాలన్నారు. సైన్స్ ద్వారానే ఈ సృష్టి వచ్చిందని సైన్స్ వలన నడుస్తుందని తెలిపారు. బాబాలు మూఢనమ్మకాలతో లింగాల విభూదులతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. వివిధ రకాల ప్రయోగాలతో విద్యార్థులను, చైతన్యవంతం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనిశ్, నవీన్ కుమార్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నిజామబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి సాయ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, జిల్లా కోశాధికారి డి. గంగాధర్, జిల్లా నాయకులు కిరణ్, సాయి చందు, ప్రసాద్, దప్పు గంగన్న, మహిపాల్, నసీర్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర, జాతీయస్థాయిలో మెడల్స్ సాధించాలి

### మ్యాట్ రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భక్తవత్సలం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లాస్థాయిలో చూపిన ప్రతిభ నైపుణ్యతలకు రెట్టింపు ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర, జాతీయస్థాయిలోను మెడల్స్ సాధించాలని నిజామాబాద్ జిల్లా మ్యాట్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భక్తవత్సలం సూచించారు. నిజామాబాద్ జిల్లా మ్యాట్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల స్విమ్మింగ్ పూల్ ప్రాంగణంలో ఉన్న రెస్లింగ్ హాల్లో అండర్ 23 పురుషుల, మహిళల రెజ్లింగ్ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అసోసియేషన్ అధ్యక్షుడు భక్తవత్సలం మాట్లాడుతూ రెజ్లింగ్ క్రీడాంశానికి జిల్లాలో గొప్ప చరిత్ర ఉందని, ఆ పరంపరను నిరంతరం కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అసోసియేషన్ తమ వంతు బాధ్యతగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ పోటీలకు నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల నుంచి సుమారు 30 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వీరిని ఆయా వ్యక్తిగత శరీర బరువు కేటగిరిలలో విభజించి ఫ్రీ స్టైల్, గ్రీకో రోమన్ అంశాలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రెజ్లర్లను జిల్లా బృందానికి ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా రెజ్లర్ల బృందం ఈనెల 14న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఐ. దేవేందర్, ఉపాధ్యక్షులు రాజు కుమార్ సుబేదార్, జయపాల్, సభ్యులు సురేష్, సుజాత, వినోద్ కుమార్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నిజామాబాద్ ఆధ్వర్యంలో స్టడీ టూర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో స్టడీ టూర్ నిర్వహించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రావులపల్లి జగదీశ్వరరావు ఆధ్వర్యంలో వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వారిని కలిసి వారి అభివృద్ధి కార్యక్రమాలు, ప్రణాళికలను చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నిజామాబాద్ వారు అడిగి తెలుసుకున్నారు. వరంగల్ ఛాంబర్ వారు అభివృద్ధి ప్రణాళికలను రచించుకొని 1100 మంది సభ్యుల సహకారంతో అత్యంత వేగంగా అభివృద్ధి పథంలో ప్రయాణిస్తున్నారు.తమ సభ్యుల సహకారంతో అన్ని లక్ష్యాలను వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బి.రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి. చంద్రమౌళి,20 మంది సభ్యులు బృందం తెలిపారు. వారి సభ్యుల పరిశ్రమలు,గోడౌన్లు, ప్రత్యేక మార్కెట్,పెద్ద కిరాణా షాపులను,అభివృద్ధి పనులను సందర్శించి ఏ విధంగా సాధించారో తెలుసుకున్నమని నిజామాబాద్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రావులపల్లి జగదీశ్వర్ రావు,ప్రధాన కార్యదర్శి కమల్ కిషోర్ ఇనాని, సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు,సభ్యులు జమీల్ సైబర్ పాల్గొని అక్కడి విషయాలను నేర్చుకొని సంతృప్తి వ్యక్తపరిచారు.వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ పనితీరును కార్యచరణ గురించి వివరిస్తూ సమావేశంలో తమ కార్యకలాపాలు,ఛాంబర్ నిర్వహణలో సభ్యుల ప్రమేయం గురించి వివరించారు.బిల్లులు,అగ్రిమెంట్ మార్కెట్‌లో చెల్లింపులు వంటి రోజువారీ కార్యకలాపాలలో వారు లోతుగా పాల్గొంటారు.ఇక్కడ ఆలస్యం లేకుండా ఛాంబర్ ద్వారా మాత్రమే చేస్తారు.వ్యాపారులు,ప్రభుత్వం,కార్మికులు,పన్ను సమస్యలు మొదలైనవాటికి సంబంధించిన అన్ని సమస్యలను కూడా వారు పరిష్కరిస్తున్నారు.పరిష్కారం కోసం రెండు పార్టీలు వారిని సంప్రదిస్తున్నందున సభ్యులు తమ అక్కడి పరిశ్రమలు, గోడౌన్ మొదలైనవాటిని ప్రదర్శించారు.ఛాంబర్ సహకారంతో వారు 23 ఎకరాలలో 360 దుకాణాలతో ఒక భారీ గ్రెయిన్,కిరానా మార్కెట్‌ను నిర్మించారు.ఇది అత్యాధుని కమైనదనీ,సందర్శించాల్సిన అవసరం ఉందని, ఛాంబర్ చాలా శక్తివంతమైనదిగా వ్యాపారులకు అంకితం చేయబడిందన్నారు. ప్రత్యేకంగా 14 కమిటీలు ఆదర్శంగా రూపొందించబడి సమర్థవంతంగా పని చేస్తున్నాయని, భారీ సంఖ్యలోమన సభ్యులు మళ్లీ సందర్శించాలని వారు కోరారు.

## ధర్మపురి శ్రీనివాస్ మృతి జిల్లాకు, మున్నూరు కాపు సంఘానికి తీరని లోటు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మున్నూరు కాపు రాజకీయ దురంధరుడు ధర్మపురి శ్రీనివాస్ మృతి నిజామాబాద్ జిల్లాకు, మున్నూరు కాపు సంఘాలకు తీరని లోటని పంచ ముఖి మున్నూరు కాపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు హరిదాస్ సాయి రెడ్డి, సంతోష్ కులచారి అన్నారు. ఆదివారం వినాయక్ నగర్ లోని పంచముఖి మున్నూరు కాపు సంఘంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో డీఎస్ మృతికి సంతాపం తెలుపుతూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల ధర్మపురి శ్రీనివాస్ అనారోగ్య కారణాలతో మరణించడంతో దిగ్భ్రాంతికి గురయ్యామని అన్నారు. మున్నూరు కాపు సంఘ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడిన వ్యక్తి ధర్మపురి శ్రీనివాస్ అని, సంఘాలన్నిటిని ఒక వేదిక పైకి చేర్చి సంఘ భవనాల కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన లేని లోటు నిజామాబాద్ జిల్లాకు, మున్నూరు కాపు సంఘానికి తీరని లోటు అన్నారు. జిల్లా కేంద్రంలో అన్ని సంఘాల అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని సంఘం తరపున కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి యేల్మల శంకర్, గౌరవాధ్యక్షులు బొబ్బిలి కిషన్, బంటు గంగాధర్, పెద్దకాపు హరిదాసు మారుతి, ఉపాధ్యక్షులు నాగులత ధర్మేందర్, వైశాక్షి సంతోష్, కార్యనిర్వహణ కార్యదర్శి కర్క రమేష్, ప్రచార కార్యదర్శి జగదీష్, మూదం ఆంజనేయులు, సభ్యులు తోట నరేష్ అంజిరెడ్డి, రఘునందన్, రాజకిషన్, ప్రదీప్, ఆకుల తిర్మల్, రాజేందర్, దేవేందర్, జస్వంత్, సంతోష్, రాజన్న, మిద్దెల రాజు, గంగారం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సామాజిక బాధ్యత



## యం అర్ పి యస్ జిల్లా నాయకులు రామంజయ్య

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె ఎస్సీ వర్గీకరణ సామాజిక బాధ్యత అని యం అర్ పి యస్ జిల్లా సీనియర్ నాయకులు మార పంగు రామంజయ్య మాదిగ పి డి యస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యల్ యన్ రాజులు అన్నారు ఎస్సీ వర్గీకరణ కేవలం మాల మాదిగల మధ్యన జరిగే పంచాయితీ కాదని సుమారు 59 ఉప కులాలు కు జరిగే అన్యాయం పై మంద కృష్ణమాదిగ పోరాటం చేస్తున్నాడని చెప్పారు కేవలం మాదిగ ఉప కులాలకు పరిమితం కాకుండా సామాజిక అంశాల పట్ల బాధ్యత తో పని చేస్తున్న నిఖార్సైన నాయకుడని తెలిపారు ఈ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఉండ బడిన సకల సమస్యలను గుర్తించి పరిష్కారం దిశగా పని చేయడం జరిగిందని చెప్పారు వృద్దులు వికలాంగులకు గుండె సంబంధిత వ్యాధి గ్రస్తులను అదుకొని ఆరోగ్యాలను కాపాడాలని ఒక్క పిలుపు తో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి ఆరోగ్య శ్రీ పథకం అమలు చేయడం జరిగిందని తెలిపారు తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన విషయం ప్రతి ఒక్కరి కి తెలుసునని చెప్పారు ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ నెరవేరెవరకు విశ్రమించకుండ ప్రతి ఒక్కరు సైనికుని వలె ఉద్యమించాలని కోరారు ముందుగా యం అర్ పి యస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి యం అర్ పి యస్ జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమం లో యం అర్ పి యస్ జిల్లా కార్యదర్శి జిల్లా పల్లి లెనిన్ యం జె యఫ్ మండల అధ్యక్షులు పల్లెల లక్ష్మణ్ పి యస్ రాము జి వెంకయ్య డి నాని బాబు వెంకన్న వీరా బాబు గోవర్ధన్ స్కైలబ్ డి తిరుమలేష్ గౌతం జి రాజు యలెందర్ భారత్ శివ కృష్ణ సాయి కృష్ణ ఎల్లయ్య చల్ల రవి కోటి నాయక్ పాల్గొన్నారు..

## ఆగస్టు 20న డిస్ట్రిక్ట్ డాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్చరల్ ప్రోగ్రామ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

నిజామాబాద్ డిస్ట్రిక్ట్ డాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 20న కల్చరల్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అసోసియేషన్ స్థాపించి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా వార్షిక సమావేశాన్ని నగరంలోని అంజలి సిస్టర్స్ డాన్స్ అకాడమీలో వార్షిక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు బాబు మాట్లాడుతూ నిజామాబాద్ డిస్ట్రిక్ట్ డాన్స్ అసోసియేషన్ ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆగస్టు నెల 20న జిల్లా స్థాయి కల్చరల్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో జానపదం, శాస్త్రీయ నృత్యాలు, వెస్ట్రన్ డాన్స్ ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. అసోసియేషన్ సభ్యులంతా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంస్థ కార్యదర్శి తోట ప్రశాంత్, కోశాధికారి నవనీత, సలహాదారులు పసునూరి వినయ్ కుమార్, డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, సంయుక్త కార్యదర్శులు మృనాలిని, గీతాంజలి, అమృత్, రఘు, శ్రీకాంత్, సోనూ, చందూ, అంజలి, అమృత తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ శరత్ చౌదరిని తల్వార్‌తో సత్కరించిన దర్శన్ సింగ్ సోఖి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరిని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు దర్శన్ సింగ్ సోఖీ తల్వార్ తో సత్కరించారు. ఇటీవల నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యాల్కల్ రోడ్డులో గల నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్ హాల్లో జరిగిన 2024 - 25 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్శన్ సింగ్ తన అభిమానాన్ని వ్యక్తపరుస్తూ సిక్కు సాంప్రదాయమైన తల్వార్ ను బహుకరించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు బీరెల్లి విజయరావు, ఆర్. గంగారెడ్డి, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ దాత్రిక గౌతమ్, అసిస్టెంట్ గవర్నర్ ఆకుల అశోక్, జ్ఞాన ప్రకాష్, డి. విఠల్రావు, ఎన్వి హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తిహనుమాన్ హనుమాన్ దేవాలయ కమిటీ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల మాణిక్ బండార్ పరిధి ఆర్టీసీ కాలని, శ్రీ శక్తి హనుమాన్ హనుమాన్ ఆలయ కమిటిని, కాలనీ వాసులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్ను కొన్నారు. ఆలయ కమిటి నూతన అధ్యక్షులుగా జి. హనుమంత్ రెడ్డి, ప్రధాన కార్య ధర్శిగా సుధర్శన్ గౌడ్, కోశాదిగారిగా డివి రాములును ఏకాగ్రీవంగా ఎన్నుకోన్నారు. వీరి పదవికాలం రెండు సంవత్సరాలు యుంటుందని, కాలని వాసులు తెలియజేశారు.మిగితా కమిటీని, నూతనకమిటి ఎన్ను కోవడం జరుగుతుందని తెలియజేశారు. నూతనకమిటి ధ్రువపత్రాలను కాలని అభివృద్ధి కమిటి అధ్యక్షులు, ఎస్ రాజేందర్ (నడిపన్న), నూతనకమిటికి అందజేశారు.ఇట్టి కాం్క్రమములో కాలని అభివృద్ధి కమిటి గౌరవ అధ్యక్షులు, కె.సత్యం రెడ్డి, ప్రధానకార్యదర్శి,ఎం రోహిత్, కోశాధికారి సుమన్,ఉపాధ్యక్షులు ఎన్.రాజేశ్వర్ రావు,డి.లక్ష్మి,సంయుక్త కార దర్శులుగా,ఎం వేణు,సభ్యులు పుష్పలత,రంగాచారి,ఎ.నాగభూషణం,కాలనీ వాసులు యున్నారు.

## టెక్ మహీంద్రా మాస్టర్ ట్రైనర్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ అందుకున్న టీచర్ మధుకృష్ణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

టెక్ మహీంద్రా, సైన్స్ అకాడెమీ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించిన మాస్టర్ ట్రైనర్ ఇన్ సైన్స్ ఎడ్యుకేషన్ గ్రాడ్యుయేషన్ సర్మనిలో నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు చల్ల మధు కృష్ణ మాస్టర్ ట్రైనర్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ ను అందుకున్నారు. ఈ కార్యక్రమం హైదరాబాద్ లోని సాలార్ జంగ్ మ్యూజియంలో జరిగింది.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మధు కృష్ణ గ్రాడ్యుయేషన్ సెరిఫికేట్ అందుకోవడం విశేషం. ఈ మాస్టర్ ట్రైనర్ ఇన్ సైన్స్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం 2022-24 మధ్య రెండు సంవత్సరాల కాలం డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ట్రైనింగ్ అనుమతితో నిర్వహించారు. ఈ కోర్సులో సైన్స్ ఎడ్యుకేషన్ బోధనలో కొత్త పద్ధతులు, కమ్యూనికేషన్ స్కిల్స్, ఎక్స్పరిమెంటల్ లేర్నింగ్, విద్యార్థి సమగ్ర మూల్యాంకనం చేసే విధానం, విద్యార్థి కేంద్రీకృత విద్యలో మెలుకువలు అభ్యర్థులకు వివరించామని ప్రాజెక్ట్ హెడ్ స్రవంతి తెలిపారు. ఈ కోర్సులో సర్టిఫికెట్ అందుకున్న టీచర్ రాష్ట్ర, జిల్లా స్థాయిలో టీచర్స్ కి ఉత్తమ శిక్షణ అందించే నైపుణ్యాలు కలిగి ఉంటారని స్రవంతి తెలిపారు. ఈ శిక్షణ కోర్సులో మొత్తం తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 12 మంది ఫిజికల్ సైన్స్, 16 మంది జీవశాస్త్ర టీచర్స్ ఉన్నారని, ఈ సర్టిఫికెట్ అందుకోవటం చాలా సంతోషంగా ఉందని ముద్దుకృష్ణ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ముందంజలో ఉండాలి

**బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య**

**ఏరియా నూతన కమిటీ ఎన్నిక**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యూనియన్ నేతలు ఎల్లప్పుడూ ముందంజలో ఉండాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఏరియా సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు యూనియన్ లో చేరగా, వారికి యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణికి నూతన బొగ్గు గనుల సాధింపునకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే వేలంపాటలో సింగరేణి యాజమాన్యం పాల్గొనాలని, అదేవిధంగా సింగరేణి కార్మికునికి సొంతింటి కల సాకారం అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు ఆదాయపన్ను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సింగరేణి యాజమాన్యమే తిరిగి చెల్లించాలని, కార్మికులు మెరుగైన వైద్యం కొరకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలను ప్రతి రీజియన్ లో ఒకటి ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణి కార్మికుల పిల్లలకు మెరుగైన విద్యను అందించడం కొరకు సింగరేణివ్యాప్తంగా కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు, సిబిఎస్ఈ సిలబస్ లో విద్యా బోధన చేయుటకు కృషి చేయాలని కోరారు. డిప్యూటీ సెంట్రల్ లేబర్ కమిషనర్ వద్ద జరిగినా ఒప్పందం ప్రకారం, కార్మికులు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న మారుపేర్ల మార్పిడి అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కోలిండియా మాదిరిగా హైపర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో జరిగిన అపెక్స్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం సింగరేణిలో మిగులు క్వార్టర్ లను నామమాత్రపు అద్దె ప్రతిపాదనన కాంట్రాక్ట్ కార్మికులకు మంజూరు చేయాలని కోరారు. జూలై 14న శ్రీరాంపూర్లో నిర్వహించూ యూనియన్ 28వ ద్వై వార్షిక మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు. అనంతరం యూనియన్ ఏరియా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏరియా నూతన ఉపాధ్యక్షుడు డొనికెల రమేష్, కార్యదర్శిగా గుర్రం ప్రదీప్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా డి నరేష్, పి శ్రీనివాస్, అఖిలేష్, బల్ల సురేష్, సంయుక్త కార్యదర్శులుగా ఓరం వినయ్ కుమార్, బూడిద వెంకటేష్, కలకోట నరేష్, పలకపాటి సంతోష్, కోశాధికారిగా మాసాడి రవీందర్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ కోశాధికారి పొన్నమనేని వేణు గోపాలరావు, కేంద్ర ఉపాధ్యక్షులు వై సారంగపాణి, నాయకులు మాదాసి రవీందర్, మామిడి స్వామి, బిఎంఎస్ జిల్లా కార్యదర్శి మద్దూరి రాజు యాదవ్, నాయకులు చెట్టి వీరన్న, మారెల్లి అంబేద్కర్, సూరం సంపత్, ఎం కుమార్, అచ్చ ప్రదీప్, చంద్రగిరి శ్రీనివాస్, కే కిరణ్ కుమార్, కే నరేష్, డి అరుణ్ కుమార్, బి సతీష్, కే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఎస్‌జిటి ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

**బిసిటియు జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇటీవల బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని నిజామాబాద్ జిల్లా బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన బిసి ఉపాధ్యాయ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీలలో ఒకే పాఠశాలలో దాదాపు 13 సంవత్సరాలు పనిచేసి బదిలీ అయిన తరువాత కూడా వారిని రిలీవ్ చేయకపోవడం బాధాకరమన్నారు. బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి ఖాళీలను విద్యావాలంటీర్ చే భర్తీ చేయాలన్నారు. ఆప్షన్లకు తగు సమయం ఇవ్వక సాంకేతిక, ఇతర కారణాలతో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులలో పలువురు ఉపాధ్యాయులకు ఒకటి కంటే ఎక్కువ సబ్జెక్టులలో పదోన్నతి వచ్చిందని, ఎంపిక చేసుకున్న సబ్జెక్టు పోగా, మిగిలిన వారు పదోన్నతి తిరస్కరించిన సబ్జెక్టు ఖాళీలను, తదుపరి అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు జె. శ్రీనివాస్, గౌరవ సలహాదారులు రమణ స్వామి, డిచ్ పల్లి మండలం అధ్యక్షుడు కొట్టాల రామ కృష్ణ, మహిళా ఉపాధ్యక్షురాలు బోగ ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్ స్వాప్నికుడు, మార్గనిర్దేశకుడు

**ఆయన సేవలు చిరస్మరణీయం**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాజకీయ దురంధరుడు డి. శ్రీనివాస్ స్వాప్నికుడు, మార్గ నిర్దేశకుడు అని తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తోట రాజశేఖర్ అన్నారు. ఆదివారం ప్రగతి నగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన డీఎస్ సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్ కాపులను ఐక్యతతో ముందుకు నడిపారని తెలిపారు. ఆయన దిగ్గజ నేతగా ఎదిగిన వైనం అందరికి ఆదర్శంగా నిలుస్తుంది అని చెప్పారు. డీఎస్ లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిది వివరించారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, ఆయనకు మనం అర్పించే ఘన నివాళి అని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా సభ్యులు అందరూ డీఎస్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బుస్స ఆంజనేయులు, ముఖ్య సలహాదారులు ఆకుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎస్. రవీందర్, సలహాదారులు నారాయణ రెడ్డి, పెద్దోళ్ల నాగరాజు, ప్రతినిధులు సళ్ళ సత్యనారాయణ, జనార్దన్ సాయికుమార్, అజ్జన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కార్యవర్గాన్ని అభినందించిన ఇన్నర్ వీల్ చైర్మన్ ప్రేమలత




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నూతనంగా ఎన్నికైన రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కార్యవర్గాన్ని ఇన్నర్ వీల్ క్లబ్ 315 డిస్ట్రిక్ట్ చైర్మన్ మామిడిపూడి ప్రేమలత అభినందించారు. ఇటీవల నిజామాబాద్ రోటరీ ట్రస్ట్ సర్వీస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం సందర్భంగా ఆమె ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులు బీరెల్లి విజయరావు, ఆర్. గంగారెడ్డి లకు ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ తరఫున అధ్యక్ష కార్యదర్శులు రూపా మిట్టల్, కవిత అగర్వాల్ తో కలిసి ఫ్లవర్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి, పాస్ట్ డిస్టిక్ గవర్నర్ దాత్రిక గౌతమ్, అసిస్టెంట్ గవర్నర్ ఆకుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

**సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో అడిషనల్ డిజిపి**



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

ఒక్క సీసీ కెమెరా 100 మందితో సామానమని, మాక్లూర్ మండల మానిక్ బండార్ పరిధి ఆర్టీసీ కాలనీ పరిధిలో , సీసీ కెమెరాలను ప్రారంభించటానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అడిషనల్ డిజిపి బి.వెంకటేశ్వర్రావు అన్నారు. ఆర్టీసీ కాలనిలో ఈ మధ్యన దొంగతనాలు, చైన్స్ స్నాకింగ్స్ ఎక్కువగా జరుగుచున్నాయి. ఈ కారణంగా అమాయకులు, కాలనీ వాసులు దొంగల బారినపడి నష్టపోతున్నారు. వీటిని అరికట్టటానికి కాలనీ వాసులలందరు ఏకమై, చందాలరూపేణా పోగుచేసి, సీసీ కెమెరేరాలను ఏర్పాటు చేసుకొన్నారు. ఇట్టి కార్యక్రమం ప్రారంభించాటానికి, అడిసినల్ డిజిపి బి. వెంకటేశ్వర్ రావు తోపాటు, జిల్లా ఏసీపీ వెంకట్ రెడ్డి, ఇస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్, మాక్లూర్ పోలిస్టేషన్ ఎస్ ఐ సుదీర్ రావు, హాజరయ్యారు. వీరితో పాటు కాలనీ కమిటి అధ్యక్షులు రాజేందర్ (నడిపన్న), ప్రదాన కార్యదర్శి రోహిత్, గౌరవ అధ్యక్షులు ఎం సత్యం రెడ్డి, కోశాదికారి వి. సుమన్, ఉపాధ్యక్షులు ఎన్ రాజేశ్వర్ రావు, లక్ష్మి. కమిటి సభ్యులు పుష్ప, పవన్, వేణు, హనుమాన్ ఆలయాకమిటి అధ్యక్షులు హన్మంత్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకై 30 ఏళ్లుగా అలుపెరగని పోరాటం

**ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




మాదిగల ఊపిరి అయిన ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) మండల, పట్టణ ఇంచార్జ్ జీడి సారంగం తెలిపారు. పట్టణంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు, సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు, పండ్లు పంచిపెట్టారు. అనంతరం జీడీ సారంగం మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ పదిమందితో 1994 జులై 7న ప్రకాశం జిల్లాలోని ఈదుముడి గ్రామంలో పురుడు పోసుకున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేడు సామాజిక ఉద్యమంగా కొనసాగుతుందని తెలిపారు. మాదిగల చిరకాల వాంఛ అయిన ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ జరిగే వరకు ఉద్యమం పురుడు పోసుకుంటూనే ఉంటుందని పిలుపునిచ్చారు. మాదిగల హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు చేసి, మాదిగల ఆత్మగౌరవం సాధించిన గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగని కొనియాడారు. ఎమ్మార్పీఎస్, మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితంగానే మాదిగలమని గౌరవంగా చెప్పుకుంటున్నామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు, సామాజిక ఉద్యమాల సారథి మందకృష్ణ మాదిగ ఉద్యమాల ఫలితంగా అనేక హక్కులు ప్రజలకు సాధించబడ్డాయని గుర్తు చేశారు. వాటిలో వికలాంగుల పెన్షన్, వృద్ధుల పెన్షన్, ఆరోగ్య శ్రీ, మహిళలపై జరిగే అత్యాచార చట్టం, ఫాస్ట్ ట్రాక్ చట్టం, తెలంగాణ అమరవీరుల తల్లుల ఉద్యమం, లాంటివని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆసంపల్లి శివకుమార్, విహెచ్పిఎస్ పట్టణ అధ్యక్షుడు రామ్ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ పట్టణ కన్వీనర్ చిలుముల రాజు కుమార్, ఎంఎస్ఎఫ్ మండల కన్య మాడుగుల రాజ్ కుమార్, నాయకులు సంగి రవి, అయిదాల సదయ్య, ఆసంపల్లి రమేష్ కుమార్, గారే కుమార్, సప్పిడి శ్రీనివాస్, చిలుముల కుమార్, ఆసంపల్లి సంతోష్, నందిపాట రవి, ఆసంపల్లి అఖిల్, కాంపెల్లి రవి, తైదల జంపయ్య, రామగిరి వరుణ్, జలంపల్లి దేవేందర్, వేముల వరప్రసాద్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో గ్రూప్ రాజకీయ తగాదాలు సృష్టించేలా

**విమర్శలకు దిగుతున్నారని ఎలమంచిలి శ్రీనివాసరావు ఆరోపణ..**

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తన స్థాయిని మరిచి కాంగ్రెస్ పార్టీ లో గ్రూపు రాజకీయ తగాదాలు సృష్టించేలా విమర్శలకు దిగుతున్నారని వర్ని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఉమ్మడి రాష్ట్ర ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాసరావు సమక్షంలో వారు ఆదివారం వర్నిలో విలేకరులతో మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి పోచారంను ఆహ్వానించిన, పోచారం సిఎం ను ఆహ్వానించిన పార్టీ విలువలకు కట్టుబడి ఉండకుండా పోచారం పార్టీకి నష్టం కలిగించేలా పత్రిక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. బీ ఆర్ఎస్ పార్టీలో పదేళ్ల పాటు పలు కీలక పదవులు అనుభవించిన పోచారం, మాజీ సిఎం కేసిఆర్ కు వెన్నుపోటు పొడిచి నియోజక వర్గ కాంగ్రెస్ నాయకుడు కాసుల బాలరాజు ను స్కూటర్లు, మోటార్ సైకిల్ దొంగగా చిత్రీకరించి సీఎం రేవంత్ రెడ్డిని హైదరాబాదులో రియల్ ఎస్టేట్ చేసి భూకబ్జాలు చేస్తున్నాడని వారిని చూసి రియల్ ఎస్టేట్వ్యాపారు భయపడుతున్నారని చెప్పిన పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కి ఎన్ని భూకబ్జాలు చేద్దామని వచ్చాడని గుర్తు చేయడం జరిగింది. ప్రస్తుతం కాంగ్రెస్ లో చేరి అదే బాలరాజును అక్కున చేర్చుకోవడం హాస్య స్పదమని విమర్శించారు. సంస్కార్భుముల విషయంలోనూ తనపై నిరాధార ఆరోపణలు చేశారని ఈ విధానంతో ప్రజలు సైతం పోచారం వైఖరి పై నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పలు ఎన్నికల్లో పోచారం మూడో స్థానానికి దిగజారరని కాంగ్రెస్ పార్టీ మాత్రం డిపాజిట్ లో మొదటి స్థానంలో ఉందన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలని సవాల్ చేశారు. తన సహచరులకు భూ కబ్జాలు చేయించిన ఘనత పోచారంది కాదా అని ప్రశ్నించారు. ఏఐసిసీ ఆదేశాలతో నియోజక వర్గ ఇంఛార్జి గౌరవ ఏనుగు రవీందర్ రెడ్డిఆధ్వర్యంలోనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు అన్ని ఎన్నికల్లో సముచిత గౌరవం లభిస్తుందని భరోసా ఇచ్చారు. కొంతమంది ఫోటోల రాజకీయం చేస్తున్నారని వారి బుద్ధి మారి ప్రజల్లో ఉండాలని చెపుతు ఇకనుంచి పోచారం శ్రీనివాసరెడ్డి తప్పుడు ఆరోపణలకు దిగితే తమ పార్టీ నాయకత్వం చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కులకర్ణి సురేష్ , భజ్యా నాయక్, రెడ్డి, రాంబాబు, గంగప్పా, దశరథ్, ప్రసాద్, రమేష్ రాథోడ్, వకీల్ ఫారం రాంబాబు, కోనేరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్య బాధాకరం

**నిష్పాక్షికంగా విచారణ.. బాధ్యులు ఎవరైనా కఠిన చర్యలు.**

**మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.**

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన చేపల సొసైటీ, ఇరిగేషన్ కు సంబంధించి తన భూమి, వేసినటువంటి మెరకను తొలగించారని రైతు ప్రభాకర్ మనస్థాపన చెంది ఆత్మహత్య చేసుకున్నట్టు మీడియా ద్వారా మిగతా వారిద్వారా తెలిసింది. రైతు తండ్రి, వారి శ్రీమతి, పిల్లలతో మాట్లాడాను. జరిగిన సంఘటన చాలా బాధాకరం, ప్రాణం చాలా విలువైనది, మనం పుట్టింది బతకడానికి కానీ చావడానికి కాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అవేదన వ్యక్తం చేశారు. ఆదివారం చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన రైతు ప్రభాకర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించిన అనంతరం స్థానికంగా మీడియాతో మాట్లాడారు. ఎంత పెద్ద సమస్య ఉన్న ఎక్కడో ఒకచోట పరిష్కారం మార్గం వెతుకొని బతకడానికి ప్రయత్నం చేయాలి తప్ప ఎవరు ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని హితవు చేశారు. రైతును ఆత్మహత్యకు పురిగొల్పి దానికి దారి తీసిన పరిస్థితులు కల్పించిన వ్యక్తులు ఎవరైనా సరే, ఎంత పెద్ద వారైనా సరే.. నిష్పక్షపాతంగా విచారణ చేసి బాధ్యులైన వారి పైన చట్టపరంగా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఇక్కడ అందరూ మా వాళ్లే, నా వాళ్లే. జరిగిన పొరపాటుకు ఎవరూ కారణమైన సరే, ఎవరిని ఉపేక్షించేది లేదు. ఎవరిని వదిలిపెట్టేది లేదన్నారు. బాధిత కుటుంబానికి తప్పనిసరిగా న్యాయం జరిగేటట్టుగా ఆత్మహత్యకు ప్రేరేపించిన వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా రైతు ప్రభాకర్ భూ సంబంధించిన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం అన్నారు. చేపల సొసైటీ, ఇరిగేషన్, రెవెన్యూ వారితో మాట్లాడి సమస్య ఏంటో తెలుసుకొని శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించడం జరిగిందన్నారు. పిల్లలు చదువుకోవడానికి అవసరమైన సహాయ సహకారాలు పూర్తిగా ఏర్పాటు చేస్తానని, పిల్లలు బాగా చదువుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. వారు చదువుకున్నంత కాలం చదివిస్తాను ఇందులో ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ఇతరత్రా సమస్యలకు సంబంధించి కుటుంబ సభ్యులు రాసి ఇచ్చారు వాటిని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటాం ఎలాంటి ఇబ్బంది లేదు అన్నారు. ఇక్కడ అందరూ మావాళ్లే. ఇటువంటి కేసుల్లో అసలు పార్టీలకు సంబంధమే లేదు. స్థానం లేదు ఇది మానవత్వంతో అందరూ చూడాల్సిన సంఘటన. ఏ పార్టీ వారైనా మనిషే. మనిషి ప్రాణం విలువైనదన్నారు. ఈ సంఘటనలో ఎవరిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. భట్టి వెంట కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, అంబటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుపల్లి భాస్కర్ ,కన్నెబోయిన గోపి, బందెల నాగర్జున, కొప్పుల గోవిందరావు, వంగూరు రమేష్ కంచు మూర్తి రామకృష్ణ పాలొగొన్నారు.

## ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం




### మాంసాహారాన్ని మాని ధ్యానం పై దృష్టి పెట్టండి
### పట్టణంలో మెగా శాఖాహార ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రతి ఒక్కరూ మాంసాహారాన్ని మానివేసి ధ్యానంపై దృష్టి పెట్టాలని, అప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం సొసైటీ మూమెంట్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహ పిరమిడ్ ధ్యాన కేంద్రం నుండి పట్టణంలోని పాత బస్టాండ్, అంగడి బజార్, రామన్ కాలనీ తదితర ప్రాంతాల్లో మెగా శాకాహార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి శాఖాహార ధ్యాన ప్రచార కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, మాంసాహారం తీసుకోవడం వలన మనుషులు అనేక రోగాల బారిన పడుతున్న విషయాన్ని గమనించాలని సూచించారు. ముఖ్యంగా మాంసం వలన గుండెపోటు లాంటి భయంకరమైన వాదులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు ధ్యానం, యోగ నేర్చుకోవాలని, ధ్యానం, యోగ చేయడం వల్ల అన్ని రోగాలు సంపూర్ణంగా నయమవుతారని తెలిపారు. ప్రతి ఒక్కరు ధ్యానం అలవాటు చేసుకుని, రోజువారి కార్యక్రమంలో భాగంగా ఉదయం, సాయంత్రం ధ్యానం, యోగాసనాలు చేయాలని సూచించారు. ధ్యానంతో ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చునని, జీవహింస చేయరాదని తెలిపారు. ధ్యానం సర్వరోగ నివారిణి, సర్వభోగ కారని అని, ధ్యానం వలన జ్ఞానం సిద్ధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి లత రమేష్, రాజ్యలక్ష్మి, ఆరె మల్లేష్, భాస్కర్, నోముల ఉపేందర్ గౌడ్, నరేందర్, గాండ్ల రవి, శ్రీనివాస్, ఆంజనేయులు, తిరుపతి, వాసుదేవ్, సంజీవ్, మందమర్రి, బెల్లంపల్లి, మంచిర్యాల లకు చెందిన యోగ, ధ్యాన గురువులు, శిష్యులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల వేలం పాటను ఉపసంహరించుకోవాలి

### వేలంపాట రద్దయ్యే వరకు పోరాటాలు
### సింగరేణికి బొగ్గు క్షేత్రాలు కేటాయించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

బొగ్గు గనుల వేలం నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికెఎస్) ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్ లు డిమాండ్ చేశారు. టిబిజికెఎస్ ఆధ్వర్యంలో శనివారం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బొగ్గు గనుల వేలం ప్రక్రియను నిరసిస్తూ, ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం ఏరియా జిఎం ఏ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలను సింగరేణికే కేటాయించాలని, వాటిని వేలం వేయడమంటే సింగరేణి మనుగడనే దెబ్బ తీయడం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వేలం ప్రక్రియను ఉపసంహరించుకొనే వరకు పోరాటాలు నిర్వ హిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఓ రాజశేఖర్, నాయకులు పంజాల ఈశ్వర్,కోరబోయిన లక్ష్మణ్,ఓడ్నాల రాజన్న,సిహెచ్ వెంకటరమణ,రాజనాల రమేష్,కొట్టే రమేష్,పెద్దపల్లి రాజయ్య, షాజన్, బెల్లం అశోక్, పాని ప్రతాప్, బొడ్డు మల్లేష్, తోట శ్రీనివాస్,మధుసూదన్ రెడ్డి,అందే శ్రీకాంత్,రంజిత్, వెంకటేష్, శ్రీకాంత్, బైరీ శంకర్, వీరారెడ్డి, కొండల్ రావు, కారుకూరి తిరుపతి, కూడల తిరుపతి, సీపెల్లి రాజలింగు, సాంబార్ శేఖర్, భువనచంద్ర, కొత్తపెల్లి ఉదయ్, రాముసూరి రాజేష్, ముష్కే రవి, రవికాంత్, బిఆర్ఎస్ నాయకులు బండారి సూరిబాబు, మద్ది శంకర్, బోరిగం వెంకటేష్, తిరుపతి రెడ్డి, భూపెల్లి కనకయ్య, బట్టు రాజ్ కుమార్, పూసాల ఓదెలు, దాసరి రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.



## ఔదార్యం చాటిన టీం పంచముఖి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితునికి టీం పంచముఖి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం వీల్ చైర్ ను అందజేసి, ఔదార్యం చాటుకున్నారు. పట్టణంలోని పాతబస్టాండ్ శాంతినగర్ కు చెందిన మల్లేశ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాడు. చికిత్స పొందుతున్న బాధితుడు మల్లేశ్ కు టీం పంచముఖీ ఆర్గనైజేషన్ ఆధ్వరంలో వీల్ చైర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కృష్ణ చైతన్య మాట్లాడుతూ, ఆపదలో ఉన్న వారికి టీం పంచముఖి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. మల్లేశ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయివేట్ పాఠశాల ల యజమానుల సంఘం అధ్యక్షుడు గా పాశం రాజిరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

ప్రయివేటు పాఠశాల ల యజమానుల (ట్రాస్మా) సంఘం అధ్యక్షుడుగా పాశం రాజిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. శనివారం రాత్రి జరిగిన ట్రస్మ సమా వేశంలో నూతన కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగిందని, ఇందులో భాగంగా సన్ రైస్ పాఠశాలకు చెందిన పాశం రాజిరెడ్డి ని వరుసగా రెండవసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవముగ ఏనుకోవడం జరిగింది. ఆదే విదముగా ప్రదాన కార్యదర్శిగా షేక్ లడ్డు,ఉపాధ్యక్షుడిగా సాయిలు, సహాయ కార్యదర్శిగా శ్యాంగౌడ్,గౌరవ సలహా దారులుగా దాసరి మహిందర్ ,పంతులు నరేష్ ను ఏనుకోవడం జరిగిందని సంఘ సభ్యులు తెలిపారు.

## ఆత్మహత్య చేసుకున్న రైతు ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర ప్రతినిధుల బృందం

### బాధిత కుటుంబానికి 2 లక్షల ఆర్థిక సహాయం అందజేసిన నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాలతో మృతి చెందిన రైతు బోజేడ్ల ప్రభాకర్ కుటుంబానికి న్యాయం జరగాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రతినిధి బృందం అన్నారు. తొలుత జిల్లా పోలీస్ కమిషనర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రొద్దుటూరు గ్రామంలో బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్మీట్ లో రైతు బోజేడ్ల ప్రభాకర్ ఆత్మహత్యకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని మృతిని కుటుంబానికి సర్వత న్యాయం చేయాలని ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని అన్నారు. మేము వస్తాం అని తెలిసే వరకు కూడా స్థానిక ఎమ్మెల్యే భట్టికి రావడానికి సమయం లేదు అని,మేము వస్తున్నాం కాబట్టి వచ్చాడు అని దుయ్యబట్టారు. కనీసం బాధిత కుటుంబానికి సహాయం చేయాలి అనే ఇంగితజ్ఞానం కూడా భట్టి విక్రమార్క కు లేదు అని మండిపడ్డారు. ఈ జిల్లా లో ముగ్గురి మంత్రులలో ఒక్కరికి కూడా బాధిత కుటుంబాన్ని పరామర్శించాలి అని లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. భట్టి విక్రమార్క బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిందితుల ఇంటికి ఎలా వెళ్తారు అని ప్రశ్నించారు. ఈ రాష్ట్ర ప్రతినిధుల బృందంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,జడ్పీ చైర్మన్,నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల దుర్కి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గారుగల్ల బాలరాజ్, మావురం శ్రీకాంత్, వీరయ్య, హనుమాన్లు, శ్రీనివాస్, ఆదర్శ్, వీరయ్య, లక్ష్మణ్, సాయిలు, మేతరి బాబు, మందకృష్ణ మాదిగ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ భారతదేశంలోని నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో అగ్రకులస్తుల అధిపత్యాల వాంఛనకు గురైన మూడు అక్షరాల పదం మాదిగ మనిషి పుట్టిన నుండి సచ్చేదాకా మాదిగ కులం ఎందులోనూ తక్కువ కాదని, అలాగే మాదిగ కులంలో పుట్టిన పేరు చెప్పుకోవడానికి సిగ్గుపడుతూ బాధపడుతూ ఉన్నటువంటి పరిస్థితులలో మేము మాదిగలం అని గర్వంగా చెప్పుకునే స్థాయికి వచ్చింది మంద కృష్ణ మాదిగ దండోరా ఉద్యమమే అన్ని, చివరగా వారు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాదిగ జాతి కోసమే కాదని అన్ని కులాల కోసం, అన్ని జాతుల కోసం, అన్ని మతాల కోసం, మందకృష్ణ మాదిగ ఆలోచనలు అన్ని అన్ని వర్గాల వారికి సమానంగా ఉంటాయని తెలియజేశారు.

## బాన్సువాడ పెద్ద హనుమాన్ మందిర్ కార్యదర్శిగా మూడోసారి రుద్రానికి గంగాధర్ గుప్తా ఎంపిక



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని అతి పురాతన మందిరమైన పెద్ద హనుమాన్ మందిరం ఆలయ కమిటీ కార్యదర్శిగా రుద్రాంగి గంగాధర్ గుప్తా మూడోసారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. గతంలో ఆయన ఆలయ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మూడోసారి ఆయనను కార్యదర్శిగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దలు అప్పగించిన బాధ్యతకు సంపూర్ణ స్థాయిలో న్యాయం చేపడుతూ ఆలయ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియమకానికి సహకరించిన పెద్ద హనుమాన్ మందిర్ ఆలయ కమిటీ అధ్యక్షుడు నార్ల ఉదయ్ కుమార్ గుప్తా తో పాటు కమిటీ ప్రతినిధులందరికీ, గ్రామ పెద్దలకు, హనుమాన్ భక్తులకు, హిందూ బంధువులందరికీ ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు, తెలిపారు.

## పాము కాటుకు బలైన బాలుడు


### మృత్యుతో పోరాడి ఓడిన వైనం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పాముకాటు గురై, గత కొద్ది రోజులుగా చికిత్స పొందుతూ, మృత్యువుతో పోరాడుతున్న పది నెలల చిన్నారి బాలుడు జాన్సన్ ఆదివారం కన్ను మూశాడు. బాలుని మరణం ఆ కుటుంబంలో,పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పట్టణంలోని గాంధీనగర్ చెందిన జీవన్, కీర్తి దంపతుల 9 నెలల కుమారుడు జాన్సన్ ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో గురువారం రాత్రి పాము కాటు వేసింది. దీంతో బాలుని చికిత్స నిమిత్తం మంచిర్యాల్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం బాలుడు మృతి చెందాడు. బాలుని బతికించడం కోసం అనేకమంది మానవత దృక్పథ్యంతో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి,చేయూతగా నిలిచి,బాలుడు బ్రతకాలని భగవంతుని వేడుకున్నారు. అయినప్పటికీ బాలుని మృతి చెందడంతో,బాలుని మృతి పలువురిని కలచివేసింది

# ఘనంగా 2000-01 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య మహాసభ కామారెడ్డి జిల్లా పూర్వ అధ్యక్షుడు, బాన్సువాడ ఏఎంసి మాజీ చైర్మన్, పాత బాలకృష్ణ గుప్తా చదివిన బోధన్ వంశీ హై స్కూల్ ప్రైవేట్ పాఠశాలలో ఆదివారం 2000ు 2001 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలనాటి ఉపాధ్యాయులను పూలమాల ,జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. అనంతరం విందు ఏర్పాటు చేసుకున్నారు. పాత స్నేహితులు ఒకేసారి కలవడంతో గత స్మృతులను నెమర వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ వంశీ హై స్కూల్ 2000ు 2001 బ్యాచ్ పూర్వ పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేనేజ్మెంట్ బృందం,తదితరులు ,పాల్గొన్నారు.

## పేదలకు ఆహారం పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలో హెచ్పీ గ్యాస్ ఉదారి కుమార్ ఇంట్లో జరిగిన కార్యక్రమంలో మిగిలిన ఆహారాన్ని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూ,ఎంతోమంది పేదలు ఆకలితో అలమటిస్తున్నారని,ఏదైనా కార్యక్రమంలో మిగిలిన ఆహారాన్ని పడవేయకుండా,తమకు సమాచారం అందిస్తే,తామే వచ్చి,ఆహారాన్ని తీసుకుపోయి,పేదలకు పంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కాసీపేట చరణ్, నాగరాజు,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (08-07-24)FF_times of varha main (13-2).qxd 7/8/2024 6:41 AM Page 5



## హైదరాబాద్ కు తరలిన టిడిపి నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
హైదరాబాద్ లోని తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ ట్రస్ట్ భవనానికి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొదటిసారిగా వస్తున్న సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గం నుండి పలువురు టిడిపి నేతలు హైదరాబాద్ కు తరలి వెళ్లారు. వీరిలో బెల్లంపల్లి పట్టణ టిడిపి అధ్యక్షుడు ఠాకూర్ మణిరాం సింగ్,నియోజకవర్గ నాయకుడు గద్దెల నారాయణ, నాయకులు బొల్లు మల్లయ్య,కొత్తూరు నారాయణ,ఎండి హసన్,బోయ శంకర్, నెన్నల మండల అధ్యక్షుడు ముదిగంటి దామోదర్ రెడ్డి,పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షుడు పెగడపల్లి రాజనర్సు, యూనియన్ కోశాధికారి ఎండి తాహెర్ కలరు.

## బావిలో యువకుని మృతదేహం లభ్యం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-
పట్టణంలోని దీపక్ నగర్ రైల్వే పట్టాల పక్కన ఉన్న రైల్వే కోల్ యార్డ్ సమీపంలోని పాడు బడిన బావిలో సురమల్ల ప్రణయ్(30) అనే యువకుని మృతదేహం లభ్యమైన సంఘటన ఆదివారం పట్టణంలో కలకలం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే, పట్టణంలోని దీపక్ నగర్ కు చెందిన సూరమల్ల ప్రణయ్ తాగుడు బానిసై, బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడనే అనుమానాన్ని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల సహాయంతో బావి నుండి యువకుని శవాన్ని వెలికి తీసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు.

## అశ్వరావుపేట ఎస్సై మృతికి కారణమైన వారిని తక్షణమే అరెస్టు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ఉమ్మడి ఖమ్మం జిల్లా అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతికి కారణమైన సీఐ మరియు కానిస్టేబులను తక్షణమే అరెస్టు చేసి సర్వీస్ నుండి రిమూవ్ చేయవలసిందిగా బహుజన్ సమాజ్ పార్టీ మధిర నియోజకవర్గం కమిటీ కోరుతుంది.ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు దారేల్లి రమేష్ మాట్లాడుతూ సామాన్య ప్రజానీకానికి భరోసా కల్పిస్తూ వారికి రక్షణను ఇవ్వవలసిన పోలీస్ డిపార్ట్మెంట్ వారే అందులో పని చేసే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పై వివక్ష చూపుతూ ఆధిపత్య కుల అహంకారాన్ని ప్రదర్శిస్తున్న వారిపై చర్యలు తీసుకొని, రాష్టంలో మరల ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.అదేవిధంగా ఎస్సై కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగాన్ని మరియు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా,ఫాస్ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి తక్షణమే నిందితులకు శిక్ష పడే విధంగా చేయాలని కోరుతున్నాం.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం చంద్రుగొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రధాన సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చాపలమడుగు వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లోనూ హాయ్ బావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఆవిర్భావ వేడుకల్లో టిడిపి, బిజెపి, బిఆర్ఎస్, బీఎస్పీ, పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య, బీఎస్పీ మండల అధ్యక్షుడు ఇనుముల పిచ్చయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు చాపలమడుగు రామరాజు, చాపలమడుగు లక్ష్మణ్, కోంద్రు కుమార్, కాకటి నరేష్, వెంకటేశ్వర్లు హుస్సేన్, బీఎస్పీ నాయకులు కుక్కముడి చంటి, గడ్డం శీను, రాంపండు, చాపలమడుగు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెలలో విదేశీ పెట్టుబడులు రూ.7,900 కోట్లు

న్యూఢిల్లీ : విదేశీ ఇన్వెస్టర్లు మళ్లీ భారతీయ ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులు పెంచారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (202425) లో భారీ అమ్మకాల తర్వాత విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు (ఎఫ్‌పిఐలు) ఇప్పుడు కొనుగోళ్ల వైపు మళ్లా రు. భారత్ మార్కెట్లలో జూన్ నెలలో ప్రారంభమైన ఎఫ్‌పిఐల కొనుగోళ్లు, జూలై నెలలో కూడా కొనసాగుతున్నాయి. జూలై మొదటి వారంలో ఎఫ్‌పిఐలు దాదాపు రూ.8 వేల కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లి మిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) డేటా ప్రకారం, జూలై మొ దటి వారంలో ఎఫ్‌పిఐల ద్వారా భారతీయ ఈక్విటీల్లో మొత్తం కొనుగోళ్లు రూ.7,962 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు జూన్ నెలలో ఎఫ్‌పిఐలు రూ.25,565 కోట్ల విలువైన భారతీయ షేర్ల ను కొనుగోలు చేశారు.

# ప్రభుత్వం అనుమతులు ఉన్న వెంచర్‌లోనే ప్లాట్లు కొనుగోలు చేయాలి



### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త- శంకర్‌పల్లి:
ప్రభుత్వ అనుమతులు ఉన్న వెంచర్ లోనే ప్లాట్లు ఇల్లు కొనుగోలు చేయాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులోని వివంటా గ్రీన్ మెడోస్ చైర్మన్, వెస్ట్ జోన్ బిల్డర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నిఖిల కన్స్ట్రక్షన్ డెవలపర్స్ యజమాని శ్రీనివాసరావు నిర్మించిన ఫ్లాట్లు యొక్క బ్రోచర్లను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నకిలీ డెవలపర్స్ వల్ల ప్రజలు మోస పోతున్నారని అలాంటి మోసాలు ప్రజలు కాకుండా నాణ్యతతో నిర్మిస్తున్న మరియు ప్రభుత్వ అనుమతులతో ఏర్పాటు చేస్తున్న వెంచర్ లోని ఫ్లాట్లను కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. హైదరాబాదుకు గంట వ్యవధిలో ప్రయాణించే వికారాబాద్ ప్రాంతాన్ని కూడా ఇలాంటి డెవలపర్స్ వచ్చి ప్రాంతాన్ని అభివృద్ధిలోకి తీసుకురావాలని ఆయన కోరారు. నిఖిల కన్స్ట్రక్షన్ సంస్థ యజమాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఇప్పటివరకు మోకిలా గ్రామంలో మూడు ప్రాజెక్టులు పూర్తి అయ్యాయని మూడు ప్రాజెక్టులు కూడా విజయవంతంగా చేశామని వినియోగదారులకు నాణ్యమైన కట్టడాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మించి ఇవ్వడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు సత్యనారాయణ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి, సత్యం, బీర్ల సురేష్, ఉదయ మోహన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, మోహన్ రెడ్డి, అడివయ్యా, దేవుల నాయక్, డాక్టర్ సుధీర్, డాక్టర్ భరత్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

- కుల అహంకారులను వెంటనే శిక్షించాలి
- అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్



చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త
అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాములు శ్రీనివాసరావు బలవన్మరణానికి పాల్పడి మృతి చెందడం తమకెంతో బాధను కలిగించిందని. చంద్రుగొండ అంబేద్కర్ యువజన సంఘం నాయకుల ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సై శ్రీనివాస్ మృతికి నివాళులర్పిస్తూ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చంద్రుగొండ ప్రధాన సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి, బస్టాండ్ సెంటర్, పోలీస్ స్టేషన్ మీదుగా ఇందిరాగాంధీ సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ.... కులం అహంకారంతో తనపై అధికారులు, తన కిందిస్థాయి సిబ్బంది సైతం కులం పేరుతో దూషించడంతో శ్రీరాముల శ్రీనివాస్ మనోవేదనకు గురి కావడం జరిగిందన్నారు. అంతేకాకుండా తన విధులను సైతం సక్రమంగా చేసుకోనీకుండా ఆయనను తీవ్ర మనోవేదనకు గురి చేశారు. దీన్ని జీర్ణించుకోలేని ఎస్సై బలవన్మరణానికి పాల్పడడం జరిగిందన్నారు. ఆత్మహత్య చేసుకోవడానికి కారకులైన కుల అహంకారులను, వారి విధుల నుంచి పూర్తిగా తొలగించి, వారిపై ఎస్సీ ఎస్టీ కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

## సొంత గూటికే హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎం.యస్. ప్రభాకర్ రావు

### కాంగ్రెస్‌లో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి
ఇటీవల హైదరాబాద్ ఎమ్మెల్సీ, ప్రభుత్వం మాజీ విప్ ఎం.యస్. ప్రభాకర్ రావు ముఖ్యమంత్రి రేవంతరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు మర్యాదపూర్వకంగా ప్రభాకర్ రావు ని వారి నివాసం లో కలిసి శాలువాతో సత్కరించి పూలబోకేతో శుభాకాంక్షలు తెలిపుతూ ఆనందాన్ని వ్యక్తంచేశారు. ప్రభాకర్ రావు మూడు సార్లు ఎమ్మెల్సీ గా హైదరాబాద్ ప్రజలకు సేవలందించారు. హైదరాబాద్ తొలి దళిత మేయర్ గా తన తండ్రి చేసిన సేవలను ఆదర్శనంగా తీసుకొని రాజకీయాలలో రాణిస్తూ తిరిగి తన సొంత గూటికి వచ్చినందుకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ కార్యదర్శి సదామహేష్, జక్కుల అశోక్,కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు...

# ఉపాధ్యాయుల పదోన్నతుల పై సమగ్ర విచారణకు ఆదేశించాలి

### డీఈఓ ను తక్షణమే సస్పెండ్ చేయాలి

### డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. శాంతన్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ
ఉపాధ్యాయుల పదోన్నతులలో కామ్ స్కానింగ్ స్కాం జరిగిందనడానికి బయటకు వస్తున్న అక్రమాలు,సరిదిద్దే ప్రయత్నంలో అనేక మోడిఫికేషన్స్ చేసిన డిఈఒను తక్షణమే సస్పెండ్ చేసి సమగ్ర విచారణకు ఆదేశించాలి డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.శాంతం డిమాండ్ చేశారు.టీవల స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతులలో డైరెక్టరేట్ కార్యాలయం నుంచి పంపించిన పదోన్నతుల జాబితాలను కామ్ స్కాన్ ద్వారా జిల్లా విద్యాశాఖ ఎడిట్ చేసి అక్రమాలకు పాల్పడిన విషయం గత వారం దిన పత్రికలలో పతాక శీర్షికన కథనాలు ప్రచురిత మయ్యాయన్నారు.ఈ స్కామ్ వల్ల సీనియర్ ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందని ఆయన తెలిపారు.వీరికి వెబ్ కౌన్సిలింగ్ ద్వారా అలాట్ అయిన పాఠశాలలను జూనియర్లకు మోడిఫికేషన్ చేయడం వల్ల సీనియర్ ఉపాధ్యాయులు తమకు జరిగిన అన్యాయాన్ని ఉన్నతా ఫిర్యాదులు చేయగా జిల్లా విద్యాశాఖ చేసిన అక్రమాలను (స్కామ్) కప్పిపుచ్చుకునేందుకు ఫిర్యాదులు చేసిన ఉపాధ్యాయులను బుజ్జగించే పనిలో పడి ఒక్కొక్కరిని డీఈఓ ఆఫీస్ కు పిలిపించుకొని అనధికార వ్యక్తులతో కౌన్సిలింగ్ ఇప్పించడం,అలాట్ పాఠశాలలో జాయిన్ కావాలని ఒత్తిడీలు చేయడం ద్వారా కొంతమంది చేసేదేమీ లేక అయిష్టంగానే తమకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించలేక జాయిన్ అయిపోయినారని తెలిపారు. కానీ మరికొందరు తమకు జరిగిన అన్యాయంపై న్యాయం జరగాలని తనకు అలాట్ అయిన పాఠశాల ఫిలప్ అయివున్నందున బాధితులకు అనుకూలమైన పాఠశాలలను (కోరుకున్న చోటు) బదిలీ చేసిన వ్యవహారం ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయని ఆయన ఆరోపించారు. దీనిని బట్టి కామ్ స్కానింగ్ స్కామ్ జరిగిందనడానికి బలమైన ఆధారాలు లభించినట్లు అయిందన్నారు.అనేకంగా అక్రమ మోడిఫికేషన్లు జరిపిన వాటిలో ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని ఆయన వివరించారు. ప్రస్తుతం సోషల్ స్టడీ సబ్జెక్టులో లోకల్ బాడీ



తెలుగు మీడియంలో 18 రోస్టర్ పాయింట్ లో ఉన్న ఉపాధ్యాయునికి అలాట్ అయిన పాఠశాలను మార్చడం వల్ల తను కోరుకొనని లెఫ్ట్ ఓవర్ వేకెన్సీ పేరుతో మరో పాఠశాల జెడ్పిఎస్ఎస్ ఏర్గట్ల అలాటైదన్నారు. మొత్తం 80 పదోన్నతులు ఇస్తే 18 వ రోస్టర్ పై కోరుకున్నది ఎలా దక్కదు..? ప్రస్తుతం ఆయనకు జరిగిన అన్యాయంపై పాఠశాల డైరెక్టర్ కు చేసిన ఫిర్యాదుతో జిల్లా విద్యాశాఖ అధికారి అతనికి కేటాయించబడ్డ జడ్పీహెచ్ఎస్ ఏర్గట్లను మోడిఫికేషన్ చేస్తూ మరొక పాఠశాల యుపిఎస్ గాంధీనగర్, జక్రాన్ పల్లి మండలానికి ఉత్తర్వులు ఇవ్వడంతో ఈనెల 4న అక్కడ జాయిన్ కావడం జరిగిందన్నారు. ఫలితంగా ఈ పాఠశాలలో విద్యార్థులు లేరని.., ఆరు, ఏడు తరగతులలో విద్యార్థుల సంఖ్య జీరో కావడంతో ఈ పాఠశాలను బ్లాక్ లిస్టులో ఉంచారన్నారు. ఒకటో తరగతి నుంచి ఆరవ తరగతి వరకు 18 విద్యార్థులు ఉన్నారని,ప్రస్తుతం ఈ పాఠశాలలో ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు, ఒక ఎస్జీటీ, రెండు పండితులు పనిచేస్తున్నారని చెప్పారు. మొత్తం ఐదుగురు పనిచేస్తున్న బ్లాక్ లో ఉన్న ఖాళీని డీఈఓ ఓపెన్ చేసి ఇవ్వడం బట్టి అక్రమాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చున్నారు.ఇలా బ్లాక్ పాఠశాలను ఓపెన్ చేయడానికి డైరెక్టర్ అనుమతి ఉండాలని, కావున విద్యార్థులు లేని పాఠశాలకు పోస్టు ఓపెన్ చేసే అవకాశమే లేదన్నారు.అంటే డిఇఓ ఉన్నతాధికారుల అధికారాలను సైతం తానే ఉపయోగిస్తున్నట్లు అర్థమవుతుందని ఆరోపించారు.ఫలితంగా జడ్పీఎస్ స్ ఎర్గట్లలో పదోన్నతులలో వచ్చిన మరొకరు కూడా మాడిఫికేషన్ ద్వారా జైన్ కాకపోవడంతో ఇక్కడ 275 మంది విద్యార్థులకు కనీసం ఒక ఉపాధ్యాయుడు కూడా లేని దుస్థితి ఏర్గట్ల పాఠశాల ఎదుర్కొంటుందన్నారు. ఇదిలా ఉండగా గణితశాస్త్రంలో మరో ఉపాధ్యాయుడు రోస్టర్ 32 వద్ద తనకు రావలసిన జెడ్పిహెచ్ఎస్ పల్లికొండ పాఠశాలను తన తర్వాతి రోస్టర్ 34కు ఎలా కేటాయించారని,ఇతనికి కేటాయించబడింది జడ్పీహెచ్ఎస్ చీమన్ పల్లి తనకు జరిగిన అన్యాయాన్ని పాఠశాల డైరెక్టర్ కు ఫిర్యాదు చేసి 15 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి మొత్తానికి తను కోల్పోయిన పల్లికొండ పాఠశాలను కాకుండా భీమ్ గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పోస్టింగును పొందగలిగాడన్నారు. ఈ పాఠశాల కూడా బ్లాక్ లిస్టులో ఉన్నదని, అంటే జిల్లా విద్యాశాఖ అధికారి తనకుండబడే పరిమిత అధికారాలను పక్కనపెట్టి పాఠశాల డైరెక్టర్ ఉండబడే అధికారాలను కూడా తానే స్వాధీనం చేసుకుని నిబంధనలు అతిక్రమించి అక్రమ పోస్టింగులు ఇవ్వడం పట్ల డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ గా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామన్నారు. కామ్ స్కానింగ్ స్కాం జరిగిందనడానికి గత 20 రోజులుగా జిల్లాలో జరుగుతున్న మోడిఫికేషన్లు,సీనియర్లకు అన్యాయం, జూనియర్లకు దొడ్డిదారి లాభాలు (ప్రాముఖ్యత పాఠశాలల అలాట్) జరిగినట్లుగా ఆధారాలు బయట పడుతున్నందున జిల్లా విద్యాశాఖ అధికారిని తక్షణమే సస్పెండ్ చేసి వెబ్ ఆప్షన్ జాబితాలు కామ్ స్కాన్ ఎడిటింగ్ కు సంబంధించి సమగ్ర విచారణకు ఆదేశించాలని, కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ కు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు

## ముప్పా సుబ్బయ్య మరణం.. తీరని లోటు.. పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి
వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పా సుబ్బయ్య ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకుని మదీనా గూడ లోని వారి నివాసనికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు వెళ్లి ముప్పా సుబ్బయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించి, వారి కుటుంబ సభ్యుల కు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో



కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా, కేపిహెచ్ బి బీఆర్ ఎస్ నాయకులు మందలపు సాయిబాబా చౌదరి, పలువురు బీఆర్ ఎస్ నాయకులు, స్థానికులు,, తదితరులు పాల్గొన్నారు...

TIMES OF VARTHA (08-07-24)FF_times of varha main (13-2).qxd 7/8/2024 6:41 AM Page 6





# తెలంగాణలో చంద్రోదయానికి నాంది పలకనున్నదా?

(మొదటి పేజీ తరువాయి)..

ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి బారిలో దిగనున్నదా! అన్న అనుమానాలు కాంగ్రెస్ హార్డ్ కోర్ కేడర్ నాయకులను కలవర పెట్టుతున్నది. ఒక్కసారి గత చరిత్రలో తొంగి చూసినట్లయితే స్వాతంత్ర్య అనంతరం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు కొనసాగేది. తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని పునరుద్దరింప చేసేందుకు 29 మార్చ్ 1982లో నటసార్వభౌమ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని ప్రారంభించారు. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే ఎన్టీఆర్ అధికారాన్ని హస్తగతం చేసుకున్న విషయం తెలిసిందే. నాటి మద్రాస్ రాష్ట్రంలోని నారపల్లి గ్రామం అనంతరం ఆంధ్రప్రదేశ్లో విలీన మైంది. ఆ గ్రామంలో జన్మించిన నారా చంద్రబాబు నాయుడు విద్యార్థి దశలో 1975లో యువజన కాంగ్రెస్లో చేరి, తదనంతరం సంజయ్ గాంధీకి మద్దతుగా ఉంటూ, చంద్రబాబు రాజకీయ ఎదుగుదలకు సహకరించడంతో క్రియాశీల కాంగ్రెస్ పార్టీ రాజకీయాలలో రంగ ప్రవేశం చేసి 1978లో చంద్రగిరి ఎమ్మెల్యే అయ్యాడు. 1989, 1995, కుప్పం నియోజకవర్గం ఎమ్మెల్యేగా విజయం సాధించి నాటి ప్రభుత్వంలో వివిధ శాఖలకు మంత్రి పదవులను అలంకరించాడు. తెలుగుదేశం పార్టీలో ఆ రోజుల్లో నెలకొన్న విపరీత రాజకీయ పరిణామాల మధ్య నాటి తెలంగాణ ప్రాంత మహా నాయకుడు స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి సహాయ సహకారాలతో ఆపార్టీ అధ్యక్ష పదవితో పాటు, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. తెడిపి పార్టీ హాయంలో ముఖ్యంగా తెలంగాణలో బీసీ నాయకత్వాన్ని నాడు ప్రోత్సహిస్తూ ఎంతోమంది నాయకులకు రాజకీయబిక్ష పెట్టడమే గాక రాష్ట్ర స్థాయి నాయకులుగా తీర్చిదిద్దింది తెలుగుదేశం పార్టీ.

ఇప్పటికీ గ్రామాలలో సైకిల్ ను ఆదరించే హరిజన గిరిజన బీసీ మైనార్టీ నాయకులు మెజార్టీ స్థానంలో ఉన్నారు. మళ్లీ తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తే పార్టీలు మారుతున్న నాయకుల పరిస్థితి ఏంటని రాజకీయ పరిశీలకు ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలా ఉండగా 8 నవంబర్ 1969 లో కొండారెడ్డిపల్లిలో జన్మించిన అనుముల రేవంత్ రెడ్డి విద్యార్థి దశలో ఏబీవీపీ సభ్యుడుగా కొనసాగారు. కాంగ్రెస్ క్రియాశీల రాజకీయాలలో ఆకర్షితుడైన రేవంత్ రెడ్డి అప్పట్లో మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి మేనకోడలు గీతతో వివాహం జరిగింది. 2006లో స్వతంత్ర జడ్పిటిసి సభ్యుడిగా ఎన్నికైన అనంతరం 2007లో స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికై చంద్రబాబు నాయకత్వం లో తెలుగుదేశం పార్టీలో చేరారు. 2009లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా ఎన్నికై 2009, 2014 ఎమ్మెల్యేగా అసెంబ్లీ లో తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ గా కొనసాగారు. అప్పట్లో చంద్రబాబు నాయుడుకు రేవంత్ రెడ్డి అత్యంత స్నేహితుడు, నమ్మదగ్గ నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ 2014లో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ అప్పటికే యుపిఏ చైర్మన్ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి ఓటమిపాలైంది. అఖండ మెజార్టీతో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2017లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న యువ నాయకుడు రేవంత్ రెడ్డి 20 సెప్టెంబర్ 2018లో కాంగ్రెస్ పార్టీ ముగ్గురు వర్కింగ్ ప్రెసిడెంట్ ల తో కమిటీ వేసిన విషయం తెలిసిందే. ఆ ముగ్గురిలో రేవంత్ రెడ్డి ఒకరు. 2021లో టిపిసిసి అధ్యక్షుడిగా ఉన్న ఉత్తం కుమార్ రెడ్డి స్థానంలో టిపిసిసి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఎన్నో వివాదాలు ఎదురైనప్పటికీ దీటుగా ఎదుర్కొని 2023 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని హస్తకధం చేసుకుని చరిత్ర సృష్టించింది. 2018లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ 88 స్థానాలను, కాంగ్రెస్ పార్టీ కూటమి 21 స్థానాల్లో మాత్రమే గెలుపు సాధించింది. అయితే సంపూర్ణ మెజార్టీతో అధికారంలో ఉన్న కెసిఆర్ కాంగ్రెస్ పార్టీలోని మెజార్టీ ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకొని ప్రతిపక్ష హోదా లేకుండా చేసిన విషయం తెలిసిందే. 2003లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 65 స్థానాలను గెలుచుకొని టిఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపిన విషయం తెలిసిందే. అయితే ఈ ఎన్నికల్లో 39 ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకున్న టిఆర్ఎస్ పార్టీ 2018లో చోటు చేసుకున్న పరిస్థితులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పునరుద్ధరింప చేసేందుకే బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను తమ పార్టీ కండువా కప్పి స్వాగతిస్తున్న విషయం విధితమే. ఈ క్రమంలో ఒక టిఆర్ఎస్ పార్టీ అధినేత, మరోవైపు బిజెపి పార్టీ అగ్ర నేతలు 23 మంది ఎమ్మెల్యేలు తమకంటూ తమ పార్టీ నాయకత్వంతో టచ్ లో ఉన్నారని ప్రకటించడం పట్ల రాజకీయ విశ్లేషకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకుల పూర్వ నేపథ్యాన్ని గుర్తు చేస్తున్నారు. అపర రాజకీయ చానిక్యుడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీటింగ్ లో జరిగే ఎన్నికల్లో అఖండ విజయం సాధించేందుకు బిజెపి, జనసేన, సిపిఐ నాయకుల కూటమి భారీ మెజార్టీతో గెలుచుకున్న విషయం తెలిసిందే. కాగా రాష్ట్రంలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి కూటమి బరిలో దిగినట్లయితే దశాబ్దాల తరబడి కాంగ్రెస్ పార్టీకి నమ్ముకుని పదవుల కోసం ఎదురుచూస్తున్న క్యాడర్ భవిష్యత్తు ఏంటని, ఒకనాటి టిడిపి నాయకులె ఎమ్మెల్యేలు ఎదిగి వారి అధికారం కోసం, అధికార దర్పం కోసం పార్టీలో మారుతూ మారుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే కాంగ్రెస్ పార్టీ కండువా మార్చుకొని క్షణం క్షణం ఆ గట్టుకో, మరో క్షణం ఈ గట్టుకో అంటూ కొంగ జపం చేసే నాయకులు అధినాయకత్వం నమ్ముతుందా, లేక భవిష్యత్తు రాజకీయాల్లో దృష్టి పెట్టుకొని పార్టీ కండువాల మార్పిడికి ప్రోత్సహిస్తుందా! లేక 2018లో చోటు చేసుకున్న రాజకీయ పరిస్థితులను కెసిఆర్ కు చూపెందుకేనానని భావిస్తున్నారు.

## గుండెపోటుతో ప్లాంటేషన్ వాచర్ మృతి

చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త



చంద్రుగొండ మండలం తిప్పనపల్లి బీటు సూది గుట్ట సమీపంలోని ప్లాంటేషన్ వాచర్ గుగులోతు లాల్ సింగ్ (55) గుండెపోటుతో మృతి చెందినట్లు తిప్పనపల్లి బీట్ అధికారి సుమన్ చెప్పారు. బీట్ అధికారి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. తుంగారం పంచాయతీ టేకుల బంజర గ్రామానికి చెందిన లాల్ సింగ్ తిప్పనపల్లి బీట్ లోని సూదిగుట్ట ప్రాంతంలోని ప్లాంటేషన్ లో గత కొంతకాలంగా కాపలా దారునిగా (వాచర్) గా పనిచేస్తున్నాడు. ఆదివారం సైకిల్ పై ప్లాంటేషన్ వద్దకు వస్తుండగా మార్గమధ్యలో ఒక్కసారిగా గుండె పోటుకు గురయ్యాడు. దీంతో సైకిల్ పైనుంచి కింద పడి మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు, కుమారుడు, ఉన్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు శవాన్ని కొత్తగూడెం ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. లాల్ సింగ్ పార్ధివదేహాన్ని రామవరం రేంజ్ అధికారి ఉమా, సెక్షన్ అధికారి మస్తాన్ రాజు, సందర్శించి నివాళులర్పించారు.

## ప్రమాదవశాత్తు డ్యాంలో పడి మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

బోనకల్ మండలానికి చెందిన గుడిమళ్ళ సాయి కృష్ణ(14) తండ్రి గోపాలరావు యన్టిఆర్, జిల్లా పొలంపల్లి డ్యాం వద్ద ప్రమాదవశాత్తు డ్యామ్ లో పడి మృతిచెందినాడు. సాయికృష్ణ ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ స్కూల్ లో 9 వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సెలవు కావడంతో సరదాగా స్నేహితులతో కలిసి ఈతకి వెళ్ళాడు. ఈత కొడుతూ లోతులోకి వెళ్లిన సాయికృష్ణ డ్యామ్ నీటిలో ప్రాణాలు వదిలాడు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వత్సవాయి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బోనకల్ మండలంలోని వారి ఇంటి వద్ద ఒక్కగానీ ఒక కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సమాజ సేవే మార్గంగా శ్రీ కృష్ణా యూత్ ప్రతి అడుగు ముందుకు వేస్తుంది

**తన సొంత ఖర్చుతో చిన్నారులకు క్రీడా పరికరాలను అందించిన అభిషేక్ గౌడ్..**


**శ్రీ కృష్ణ యూత్ వ్యవస్థాపకులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టెలికం నగర్ లక్ష్మీ అపార్ట్మెంట్ సభ్యుల విన్నపం మేరకు కృష్ణ యూత్ అధ్యక్షులు అభిషేక్ గౌడ్ ముందుకు వచ్చి తన సొంత ఖర్చుతో చిన్నారులకు గ్రౌండ్ లో క్రీడా పరికరాలను ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కృష్ణ యూత్ వ్యవస్థాపకులు వి.జగదీశ్వర్ గౌడ్.నవ సమాజ నిర్మాణానికి కీలక పాత్ర యువతే అని,సమాజంలో ప్రత్యేక గుర్తింపు యువతకు మాత్రమే ఉంటుందని,శ్రీ కృష్ణ యూత్ 1998సం నుంచి సమాజ నిర్మాణానికి ప్రజలకు మేలు చేసే విధంగా శ్రీ కృష్ణ యూత్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు వ్యవస్థాపకులు వి.జగదీశ్వర్ గౌడ్..ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు,నాయకులు పాల్గొన్నారు..

## కూకట్ పల్లి చిత్తారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



## నిర్వహించిన బీసీ లీడర్ తెల్ల హరికృష్ణ కుటుంబ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా మొదటి ఆదివారం కూకట్ పల్లి చిత్తరామ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి మొక్కులు తీర్చుకొని, అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం, బిసి జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ

## స్నేహితునికి ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

వర్ధమానుకోట గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్, జెట్టి వెంకన్నకు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదం జరగగా వారితో పాటు బైక్ పై ఉన్న వారి కుటుంబంలోని ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, వారితో కలిసి చదువుకున్న 2000-2001 పదవ తరగతి మిత్రులు, అంతా కలిసి హాస్పి టల్ వద్దకు వెళ్లి పరమార్శించి వారికి ఒక లక్ష పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారికి ఆసరాగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈదుల అరుణ్ ఆకుల ప్రవీణ్ ఈదుల రమేష్ తోట మహేష్ పోతులూరు చారి సోనియా స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించి ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథిగా హాజరైన కందుకూరి సోమన్న మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పి ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు ఎస్సీ లోని అన్ని ఉపకులాలకు జనాభా నిష్పత్తి ప్రకారంగా పంపిణీ జరగాలని అస్తిత్వ ఆత్మ గౌరవ పోరాటాలకు పురుడుబోసిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించి జులై 7 ఈ నాటికి మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాలు కావస్తుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించిన తర్వాతనే ఎన్నో వేల సంవత్సరాలుగా భారతదేశ కుల వ్యవస్థలో కులం పేరు చెప్పుకోవడానికి సిగ్గుపడి బాధపడిన మాదిగలు ఆత్మగౌరవంతో నేను మాదిగ అని కులం పేరు చెప్పుకోవడానికి ఎమ్మార్పీఎస్ ఉద్యమమే ప్రధాన కారణమని తెలిపారు. మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకల సందర్భంగా బాణాసంచా కాల్చి కేక్కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాది ఎంప్లాయిస్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల సోమన్న, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను, మాదిగ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంబాబు, గొల్ల కురుమకుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కరాజు తిరుపతి, బీసీ సంఘం రాష్ట్ర ఎంప్లాయిస్ నాయకులు గాదరబోయిన లింగయ్య, జేరుపోతుల యాదగిరి, ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు పత్తేపురం నాగార్జున, ఎంసిపిఐ మండల నాయకులు రమేష్ మాదిగ, ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు అంబేద్కర్, జై భారత్ రాష్ట్ర నాయకులు దుస్స రామ్మూర్తి, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, యువజన సంఘం అధ్యక్షులు కందుకూరి విష్ణు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కందుకూరి కృష్ణ, పానుగంటి గణేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కందుకూరి ప్రవీణ్,సంగేపాక రవి, పతేపురం సుధాకర్ తోపాటు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన గోల్కొండ

(మొదటి పేజీ తరువాయి)..

జిల్లాల నుంచి భక్తులు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచే కోటలోనే బోనం(ప్రసాదం) వండి, ఒడిబియ్యాలు సమర్పించారు. దీంతో కోటలోపల పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. గోల్కొండ బోనాలకు తరలి వచ్చే భక్తుల కోసం ప్రభుత్వ యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేసింది. కోట ప్రారంభం నుంచి బోనాలు సమర్పించే ప్రాంతం వరకు తాగునీటికి ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల ఉత్సవాలు: మంత్రులు కొండా, పొన్నం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను ప్రజలకు కనువిందు కలిగించేలా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవాల్లో భాగంగా ఆదివారం లంగర్హౌజ్ చౌరస్తాలో నిర్వహించిన బోనాలు, తొట్టెల, రథం ఊరేగింపు కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి కలసి పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న తొలి బోనాల్లో పట్టు వస్త్రాలను సమర్పించే అవకాశం మహిళగా తనకు రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రశాంత వాతావరణంలో బోనాలు సమర్పించుకొని ఇండ్లకు చేరుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీస్శాఖను ఆదేశించామని తెలిపారు. విద్యుత్, నీటి సౌకర్యం, వైద్య సేవలు అందించేందుకు సంబంధిత శాఖలను ఆదేశించామన్నారు. గతంలో నిర్వహించిన బోనాలను మరిపించే విధంగా ఈసారి 10 శాతం నిధులు పెంచి దేవాలయాలకు అందించినట్టు తెలిపారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నెల రోజులుగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అధికారులతో అనేక సమావేశాలు నిర్వహించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

## కూకట్పల్లి అనంత న్యాయ కళాశాలలో ఘనంగా మూడవ ఇంట్రా మూట్ కోర్ట్ కాంపిటీషన్

**పోటీలను ప్రారంభించిన కళాశాల కరస్పాండెంట్ రవి అనంత, ప్రిన్సిపాల్ డా. చంద్రమతి**

**ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ జి.బి రెడ్డి డైరెక్టర్ పీజీఆర్ఆర్ సీడీఇ (ఓయూ )**

**పోటీలో ప్రథమ విజేతగా అశోకరెడ్డి తిప్పని బృందం**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్పల్లి

న్యాయం కోసం పోరాడే యువ న్యాయవాదుల సందడితో "అనంత న్యాయ కళాశాల" మూడవ ఇంట్రా మూట్ కోర్ట్ మారుమ్రోగింది, కోవిడ్ టీకా కు సంబంధించిన అప్పీల్ కేసు అంశం పై జరిగిన పోటీలో 24 బృందాలుగా పాల్గొన్న కళాశాల న్యాయవిద్యార్థులు. ఈ రెండు రోజులగా(5జులై, 6జులై 24) జరిగిన ఈ కార్యక్రమంలో, చివరిరోజు ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్శిటీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ జి.బి రెడ్డి డైరెక్టర్ పీజీఆర్ఆర్ సీడీఇ (ఓయూ ), అనంత లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమతి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు., ప్రొఫెసర్ డాక్టర్ జి.బి రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి పోటీలు న్యాయ విద్యార్థులకు మంచి అవకాశం అని అన్నారు. అంతేకాకుండా, నూతన చట్టాలు బిఎన్ ఎస్ , బిఎన్ఎస్ఎస్, బిఎస్ ఏ, ల ఆవిర్భావం, ఆవశ్యకత పై లోతైన అవగాహనను కల్పించారు. నూతన చట్టాలపై ప్రజలలో అవగాహన పెంచడం ఎంతో అవసరమని చెప్పారు. అశోక్రెడ్డి తిప్పని బృందం (ఇందిరా, రెయోశ) అత్యుత్తమ ప్రతిభను చాటి, ప్రథమ విజేతగా ఉత్తమ మెమోరియల్ గా కూడా అశోక్ రెడ్డి "లా ఆఫ్ మెమొరండమ్" ఎంపిక కాబడింది కాగా ఎన్ సాయితరుణ్ నేతృత్వం లోని టీం (ఆర్ .రవికుమార్, బి .జ్ఞానేశ్వరి),, రన్నర్ గా మరియు వందన ను ఉత్తమ మ్యూటర్ గా, ఉత్తమ రీసెర్చర్ గా ఎం.నవ్యకాంత్లను న్యాయనిర్ణేతలు ప్రకటించారు గెలుపొందిన వారిని ఘనంగా సన్మానించి అవార్డులను అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమతి మాట్లాడుతూ.. ఈ పోటీ న్యాయ విద్యార్థులలో న్యాయ వ్యవస్థపై అవగాహన పెంచడమే కాకుండా, వారిలో మౌఖిక నైపుణ్యాలు, విశ్లేషణాత్మక సామర్థ్యాలను, మనోధైర్యంను పెంపొందించడానికి ఒక వేదికగా నిలిచిందని, ఈ పోటీ వారిలో మనోధైర్యాన్ని కూడా పెంపొందిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు, అశోక్ రెడ్డి తిప్పని బృందం అత్యుత్తమ ప్రతిభను చాటి, ప్రథమ విజేతగా నిలిచింది.

### అశోక్ రెడ్డి బృందంకు ప్రంశంశల వర్షం..

న్యాయ చట్టాలపై అవగాహన,వాద-ప్రతివాదలతో వారు కనబరచిన మెలకువలతీరు, న్యాయపరమైన చిక్కులను చేదించే విధానం, న్యాయమూర్తులను ఒప్పించిన విధానం, క్రమశిక్షణగా ప్రతివాదులను వాదనలతో ఇరుకున పెట్టే తదితర అంశాలపై అత్యుత్తమ ప్రతిభను చాటి ప్రథమ విజేతగా, ఉత్తమ మెమోరియల్ అవార్డును దక్కించుకోవటం విశేషం అని అశోక్ రెడ్డి బృందంపై కళాశాల అధ్యాపక బృందం కళాశాల విద్యార్థులు ప్రంశంసల వర్షం కురిపించారు.

## పూరి రథయాత్రలో తొక్కిసలాట

(మొదటి పేజీ తరువాయి)..

ఆలయానికి వెళ్లి విడిది చేయడం ఈ ర థయాత్ర కీలక అంశం. అక్కడ రథాలు వా రం రోజులు ఉంటాయి. ఎనిమిదో రోజు తిరిగి మునుపటి స్థానానికి చేరుకుంటాయి.

### రథయాత్రలో అపశ్రుతి

ఒడిశాలోని పూరీలో విశ్వవిఖ్యాత జగన్నా థుడి రథయాత్రలో విషాద సంఘటన జరి గింది. రథం లాగుతుండగా తోపులాట జరి గి ఓ భక్తుడు ప్రాణాలు కోల్పోయాడు. దాదా పు 400మందికి పైగా గాయపడ్డారు. వీరిని ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్స చేస్తున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు పూరీ రాజు గజప తి దివ్యసింగ్ దేవ్ రథాల ముందు చెరాపహ రా (చీపురుతో రథాల ముందు ఊడ్చడం) పూర్తిచేశారు. సాయంత్రం 4 గంటలకు ర థాలకు సారథులు, అశ్వాలు అమర్చి తాళ్లు కట్టారు. అనంతరం బలభద్రుని తాళధ్వజ రథం ముందుకు కదిలింది. కొద్దిసేపటికే భ క్తుల మధ్య తోపులాట జరిగింది.